నాటిక

# ఇంతేలో ఉంది

హెడ్‌మాస్టరు రమణయ్యగారి ఇంట్లో గది. చెప్పుకో తగ్గ అలంకరణలు ఏమీ లేవు. ఎదురుగా ద్వారం. ద్వారానికి తెల్లగుడ్డ కర్టెన్, గాంధిగారి బొమ్మ కలది, గోడ గడియారం, పదకొండోగంటను తెలుపబోతూ. గోడలకు రెండుమూడు దేశ నాయకుల పటాలు, ఒక క్యాలెండరూ వుంటాయి.

తెర లేచేటప్పటికి రమణయ్యగారు ఇంగ్లీషు పేపరు చూసుకుంటూ వుంటారు. ఆవేళ ఆదివారం కావటం చేత విశ్రాంతిగా వున్నారు. నిండైన విగ్రహం. వయస్సు ఏభై యేళ్ళ పైపెచ్చు. మనిషి యొక్క గాంభీర్యాన్ని వ్యక్తీకరించే మీసాలు. ఆయనగారికి ముందున్న డ్రాయరుమీద కొన్ని పుస్తకాలూ, ఇంక్ స్టాండూ వుంటాయి. ప్రక్కన భార్య, విశాలాక్షమ్మ నిలబడి తమలపాకులకు సున్నం రాసి యిస్తూ వుంటుంది.

ఆవిడ కూడా యించు మించు భర్త వయస్సే కలిగి వున్నట్టు అగపడుతుంది. పచ్చటి శరీరం. వేష భాషల్లో హెడ్‌మాస్టరుగారి భార్య హోదా, హుందాతనం అగు పడక, సామాన్య గృహిణివలె వుంటుంది. వయస్సు మళ్ళినా ముఖంలో కాంతి తగ్గదు.

గోడమీద నున్న గడియారం పదకొండు గంటలు కొడుతుంది.

రమణయ్య: (చేతి గడియారం చూసుకొని) అప్పుడే పదకొండు అయిందే!

విశాలాక్షమ్మ: (తమలపాకులకు సున్నం రాయటం ముగించి, మండిగం మీద కూర్చుంటుంది) ఏం? ఎక్కడికేనా వెళ్ళాలా?

రమ: లేదు. మన కోదండరామయ్య వస్తానని నిన్న ఉత్తరంతో కబురు చేశాడు. ఇంకా రాలేదేమా అని.

విశా: రైలు యిందాకనే పోయింది. వస్తూ వుండ వలె.

రమ: (మళ్ళీ పేపర్లో నిమగ్నుడయ్యాడు)

విశా: ఏం పనిమీద?

రమ: (నవ్వుతూ) పనేముంది! కోదండరామయ్యకు ఇంకా వేరే పనే ముంటుంది— కూతురుకు సంబంధం వెతకటమే! ఒక్కొక్కళ్ళకు జీవితంలో బాధించే, శాంతి లేకుండా చేసే కొన్ని బాధ్యతలు వుంటాయి. ఆ బాధ్యత తీరితే తాము చచ్చినా యిబ్బంది లేదు, అని అనుకుంటారు. అట్లాగే కోదండరామయ్యకు ఒక బాధ్యత వుంది. జీవితంలో నెరవేరతగ్గ ఆశయం ఏమన్నా వుంటే — ఆ బాధ్యత నెరవేరటమే. ఆపైన చావుమీద భయం లేదు.

విశా: ఏమిటండీ, ఆ బాధ్యత.

రమ: కూతురు మాలతికి పెళ్ళి చేయటమే.

విశా: మొదటిసారిగా పెళ్ళి కావటమే నానా అవస్థలతో కూడుకొన్న ఈ రోజుల్లో — ఆడ పిల్లకు రెండోసారి పెళ్ళి చేయడం మాటలా?

## పాత్రలు:

రమణయ్య : హెడ్ మాస్టరు.
విశాలాక్షమ్మ : ఆయన భార్య.
కోదండ రామయ్య :
సుభద్రమ్మ : కోదండం భార్య.
మాలతి : ఆయన కూతురు.
పూర్ణానందం : పారిపోయిన పెళ్ళికొడుకు.
రామకృష్ణయ్య :
భాస్కరం : రామకృష్ణయ్య కొడుకు.
శాస్త్రి : కబుర్ల రాయుడు.

రమ: ఆ విషయమే యిప్పుడిప్పుడూ తెలిసి వస్తోంది, కోదండరామయ్యకు.

విశా: చాలా చోట్ల తిరిగాడు.

రమ: తిరగటమేమిటే—కాళ్ళు కాయలు కాస్తేను! మరి యేం చేస్తాడు. మళ్ళీ పెళ్ళిచేయ తలపెట్టడం— చాలమందికి హాస్యాస్పదంగా వుంది. కొంతమంది అది పద్ధతి కాదని అంటున్నారు. ఏమైనా ఆ మానవుడు పెళ్ళిచేయ సంకల్పించాడు. విచారించిన చోట విచారించకుండా విచారిస్తున్నాడు. కనపడ్డవాడి కల్లా చెబుతాడు.

విశా: నాకు తెలియక అడుగుతూంటా — ఏ బీద వాడికో కట్నం యెర చూపిస్తే, కాళ్ళ దగ్గరకు వస్తాడుగా!

రమ: కోదండరామయ్య ఆశయం అది కాదు. పిల్లా కావాలి, పెరుగూ కావాలి. అటు తగిన ఆస్తి వున్న వరుడూ రావాలి, ఇటు తన కూతురుకు పెళ్ళీ కావాలి.

విశా: సరేలే. చేసినట్లే వుంది పెళ్ళి. అన్నీ వున్న వాడికి రెండో పెళ్ళి పిల్లను చేసుకోవలసిన ఖర్మేం కాలింది.

రమ: నే చెప్పి చూశాను. వింటేనా?

విశా: అసలు యింతకూ ఆ పూర్ణానందం చచ్చినట్లా, బ్రతికి ఉన్నట్లా?

రమ: సందేహమా? బ్రతికి వుంటే ఇంకా ఎందుకు రాడు. అసలు ఎట్లా బ్రతకగలడు? పట్టి అమాయకుడు. కేవలం అమాయకుడైనా ఏ మంత యిబ్బంది లేదు. మొండి పట్టుదల గలవాడు. లేకపోతే పరీక్ష తప్పి, ఇంటి దగ్గర ముఖం చూపించటానికి జడిసి దేశాలమీద పోతాడా? పోయినవాడు వారం పది రోజులు తిరిగి — ఇంటికి చేరుకోక—అయిదు సంవత్సరాలుగా అదృశ్యమైపోతాడా! ఏమో — నా అభిప్రాయం ఎప్పుడో ఏ రైలు క్రింద పడో, ఏ కరెంటు తీగ పట్టుకునో చచ్చి వుంటాడు. ఇంతకూ మాలతి దురదృష్టవంతురాలు.

విశా: బాగా చదివేవాడటగా. ఎందుకు తప్పినట్టు?

రమ: ఏం చెబుతాం? వాడి ఖర్మ. అయితేమటుకు దేశంమీద ఎంత మంది పరీక్షల మీద పరీక్షలు తప్పటంలేదూ — వీడి ఒక్కడికే యింత అభిమానం పట్టుకురావాలా!

విశా: ఏమైనా అల్లుడు చచ్చాడనే నమ్మకంతోనే కోదండరామయ్య మళ్ళీ పెళ్ళి చేయ సంకల్పించా డను కుంటాను.

రమ: అవును. (చేతి గడియారం వంక చూసు కొని) ఏదీ రైలుకు వచ్చినవాడైతే ఇంకా రాలేదే, కోదండరామయ్య.

(కొద్ది క్షణాలు నిశ్శబ్దం. కోదండరామయ్యవస్తాడు. మనిషి వాలకంలో వ్యవహార కర్తని సులభంగా తెలిసి పోతుంది. వయస్సు యాభై దగ్గర వుంటుంది.

చంకలో గొడుగు, కర్రను జోడు. పనిమీద వచ్చిన వాడి అలజడి ఆయన ముఖంలో చూడవచ్చు.)

రమ: (కుర్చీలోంచి లేచి) రా! కోదండరామయ్యా! నీ కోసమే ఎదురు చూస్తున్నాను. నిన్న రాజయ్య చెప్పాడు. అంతా క్షేమమేనా?

కోదండ: రామయ్యా. (కుర్చీలో కూర్చుని, గొడుగు డ్రాయరు క్రింద పెట్టి) అవును.

(ఇంతలో విశాలాక్షమ్మ చెంబుతో నీళ్ళు తెచ్చి యిస్తుంది. బయట కెళ్ళి కాళ్ళు, ముఖం కడుక్కొని వస్తాడు. విశాలాక్షమ్మ తువాలు యివ్వగా తుడుచు కుంటాడు.)

విశా: సుభద్రమ్మ వదినా, మాలతి — అంతా క్షేమమేనా!

కోదండ: అవునే, అమ్మాయీ!

రమ: బండి కొంచెం లేటు అయినట్టుంది.

కోదండ: లేదు. రైలు దిగి వస్తూంటే కరణం గారి మామిడి తోట దగ్గర మునసబు కనబడితే కాస్త మంచి చెడ్డలు మాట్లాడి వస్తున్నాను.

విశా: తరువాత తీరిగ్గా మాట్లాడుకోవచ్చు. ముందు భోజనానికి లే అన్నయ్యా!

కోదండ: నా భోజనం అయిందమ్మాయీ...

రమ: సాధ్యమైనంతవరకు ఇంటి దగ్గరే భోంచేసి బయలుదేరుతాడు, ఏ పూటగాని వెళ్ళాల్సివస్తే అదొక పద్ధతి.

(విశాలాక్షమ్మ ఇంట్లోకి వెళ్ళిపోతుంది)

రమ: మాలతి కేమైనా సంబంధం స్థిరపడిందా?

కోదండ: ఇంకా ఎక్కడా లేదు. తిరుగుతున్నాను. ఒక పట్టాన కుదిరేట్టు లేదు. అమ్మాయికి నచ్చడం అట్లా వుంచు, ముందు నాకు నచ్చడం లేదు. ఆడ పిల్లకు పెళ్ళి చేయడం...

రమ: అందులో రెండోపెళ్ళి చేయడం—మాటలా?

కోదండ: (ముఖం చిన్నబుచ్చుకుని) అవును.

రమ: నే చెప్పినట్టు చేసి వుండినట్లయితే, నీ కింత యిబ్బంది వుండేది కాదు.

కోదండ: ఏమిటది?

రమ: అదే. ఏ బీద పిల్లవాణ్ణో చేరదీసి...

కోదండ: నేను ఎప్పటికీ అట్లా చేయను. నీ ఆస్తిని ప్రేమిస్తాడు కానీ నా పిల్లను ప్రేమిస్తాడా? పైగా బీదవాడికిచ్చి చేయటం గౌరవంకూడా కాదు. పిల్లకు పెళ్ళి చేయలేక కోదండరామయ్య ఇట్లా చేశాడని నవ్విపోతుంది, లోకం.

రమ: సరే. నీ అభిప్రాయం అదైనప్పుడు నేను ఎన్ని చెప్పినామటుకు ఏం లాభం? ఇంతకూ ఏం పని మీద వచ్చావు—

కోదండ: పెళ్ళి సంబంధం కోసం.

రమ: ఎక్కడ?

కోదండ: ఈ ఊళ్ళోనే!

రమ: ఎవరి అబ్బాయి?.

కోదండ: చెట్టుక్రింద రామకృష్ణయ్యగారు లేరూ!

రమ: అవును.

కోదండ: ఆయన కొక కొడుకున్నాడటగా.

రమ: ఉన్నాడు.

కోదండ: ఆ సంబంధాన్ని విచారించటానికివచ్చాను.

రమ: (పెదవి విరిచాడు)

## శ్రీ తాళ్లూరు నాగేశ్వర రావు

కోదండ: (ఆశ్చర్యంగా) ఏం?

రమ: ఈ సంబంధం ఆయన ఒప్పుకుంటాడనే దాంతో నాకేం నమ్మకం చిక్కటంలేదు.

కోదండ: ఎందుచేత?

రమ: ఆయనకు ఒక్కడే కొడుకు. రెండో పెళ్ళి ఆడపిల్లను చేసుకోవటం మర్యాదగా తలంచకపోవచ్చు.

కోదండ: పిల్ల రెండోపెళ్ళి అన్న మాటేకాని అమ్మాయి కాపురం చేయలేదుగా.

రమ: అయితే యేం? పట్టింపు పట్టింపే. పిల్లి ఎదురైతే బజారు కెళ్ళడు ఆయన — అయినా అడిగి చూద్దాం. కట్నం ఎక్కువ యిస్తానంటే ఆశ పడతాడేమో!

కోదండ: పిల్లవాడు ఏం చదువుతున్నాడు?

రమ: స్కూలుఫైనలు.


కోదండ: తెలివిగలవాడేనా?

రమ: ఏమో — నే నెప్పుడూ కన్నెత్తి చూడ లేదు.

కోదండ: మనం ముందుగా పిల్లవాడిని పిలిచి — కనుక్కోవటం మంచిదేమో! వాడి కిష్టమైతే ఆపైన రామకృష్ణయ్యగారిని పిలిచి మాట్లాడదాం. ఏమంటావు?


# కోతి మార్కు నల్ల పళ్ళపొడి

స్థాపితము 1911




హైదరాబాద్ బ్రాంచి: సుల్తాన్ బజార్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎదురుగా హైదరాబాద్, (దక్కన్).

రమ: నీ ఇష్టం. అట్లాగే కనుక్కుందాం.

కోదండ: ఈ సంబంధం నిశ్చయమైతే — నేను త్వరలోనే యీ యమ బాధ నుంచి విముక్తుణ్ణి అవుతాను.

రమ: (నవ్వుతాడు)

కోదండ: సంబంధం మాట్లాడబోయే ముందు ప్రతిసారీ యిట్లాగే ఆశ పడతాను. కాని అది తీరే విధానమే ఇంతవరకూ లభించలేదు.

రమ: కల్యాణం కానీ, సిరి కానీ కొన్ని కొన్ని సమయాల్లో మనకు చెప్పిరావు. కాలం (తోసుకు వచ్చినపుడు వాటంతట అవే చక్కబడతాయి. అంతవరకూ యీ తాపత్రయం తప్పదు.

కోదండ: అవును. (బద్ధకంగా ఆవులిస్తాడు)

రమ: ప్రయాణ బడలికగా ఉన్నట్టుంది, కాస్త మేను వాలుద్దువుగానిలే?

(ఇద్దరూ వెడుతారు)

## 2

హెడ్‌మాస్టరు రమణయ్యగారి యింట్లో గది.

మరునాడు

తెర లేచేటప్పటికి, డ్రాయరు చుట్టూ వున్న మూడు కుర్చీలలో రమణయ్యగారూ, కోదండరామయ్యా, భాస్కరం కూర్చుని వుంటారు. భాస్కరం వయస్సు పందొమ్మిది సంవత్సరాలు. కుర్రవాడు ఎత్తుకు సరిపడ్డ లావులో చూపులకు చక్కగా వుంటాడు. కాని ముఖంలో అలజడి, తను అక్కడ ఎందుకూర్చున్నట్లో, అర్థం గానంత అమాయకత్వమూ — గోచరిస్తుంది.

విశాలాక్షమ్మ ద్వారంలో నిలబడి వుంటుంది, వెనుకగా.

రమ: భాస్కరం! బాగా చదువుతున్నావా?

భాస్కరం: (తల ఆడిస్తాడు)

రమ: మొన్న పరీక్షల్లో ఎన్ని మార్కులొచ్చినయ్.

భాస్క: అన్నింట్లో ప్యాసు మార్కులు పైనే వచ్చాయండీ.

రమ: ఎప్పుడూ క్లాసు పుస్తకాలే చదువుతావా, అప్పుడప్పుడూ పత్రికలు కూడా చూస్తూంటావా?

భాస్క: పత్రికలు కూడా చూస్తూ వుంటానండీ.

కోదండ: ఈ కాలంలో పత్రికలు చదువని ద్యార్థీ, సినిమాలు చూడని విద్యార్థీ మచ్చుకైనా ఎదొరుకుతాడా?

రమ: నువ్వు పత్రికలు చదవడం వినోదానికా? విజ్ఞానానికా?

భాస్క: (ఆశ్చర్యంగా చూస్తాడు)

కోదండ: కాలం ఉబుసుపోకనా?

రమ: గాభరాపడకు. ఊరికినే అడుగుతున్నాము.

భాస్క: అన్ని విధాలా పనికివచ్చేట్టు.

రమ: మీ నాన్న నీకు పెళ్లిచేస్తా నంటున్నాడు. వు అభిప్రాయం ఏమిటి?

భాస్క: (కలవరపడ్డట్టు) నాకా!

కోదండ: అవును.

భాస్క: నాతో అనలేదే.

రమ: పెళ్లిళ్లు పిల్లల్నడిగి చేస్తే తలిదండ్రులకు బాధ్య తేముంటుంది?

కోదండ: నీ అభిప్రాయ మేమిటి?

భాస్క: నా మటుకు నాకు బి. ఏ. చదివే వరకూ చేసుకో కుండా వుందామని వుంది.

రమ: పెద్ద ప్రతిజ్ఞ చేసుకున్నావే. (నవ్వి) మరి, మీ నాన్న మాటను కాదంటావా?

భాస్క: అవును.

రమ: అది లక్షణం కాదు. సలక్షణమైన పిల్ల, బంగారు బొమ్మ, అదృష్టం వెతుక్కొంటూ వచ్చినట్టు వచ్చింది, చేసుకో.

కోదండ: కట్నం కానుకలు బాగానే యిస్తాం.

రమ: నీకు పెళ్ళీడు వచ్చింది.

కోదండ: చిలకా గోరువంకల్లాగ వుంటారు.

రమ: పరీక్షలు కాక ముందు చేసుకోవటం మంచిది. నీ శ్రేయస్కరం కోరి చెబుతున్నాను.

భాస్క: నాకు యిప్పట్లో పెళ్లి వద్దండీ.

రమ: ఎవర్నయినా పిల్లను ప్రేమించావా?

భాస్క: (లేదని తల ఆడిస్తాడు)

కోదండ: మరి ఎందుకు వద్దనటం?

రమ: కావాల్సినప్పుడు కోరిన పిల్లలు దొరకరు. కాలిదగ్గరకు వచ్చిన సంబంధాన్ని కాదనటం బావుండ లేదు. వంశం, సాంప్రదాయం, మర్యాద, గౌరవం — అన్నీ గల కుటుంబం. ఒక్కర్తే ఆడపిల్ల. ఉన్న ఆస్తంతా నీకే! నిన్ను పువ్వుల్లో పెట్టుకుని పూజించు కుంటారు.

భాస్క: (ఆలోచనలో పడలాడు)

రమ: నీ స్వేచ్ఛకు భంగం కలుగుతుం దనుకుంటావా, అదేం లేదు. నువ్వు స్కూలు ఫైనలు ప్యాసైనా మీ నాన్న నిన్ను కాలేజీకి పంపించడు. నువ్వు చదవాలేగాని నీ మామగారు బి.ఏ. ఏమిటి — ఎం.ఏ వరకూ చదువు చెప్పిస్తారు.

కోదండ: అవును.

రమ: (ప్రోత్సాహిస్తూ) నువ్వు ఇటువంటి సంబంధాన్ని కాదంటున్నావంటే ఏం ఆలోచించుకొని ఆ మాట అంటున్నావో నేను అర్థం చేసుకోలేకుండా ఉన్నాను. నీ క్షేమం కోరి చెబుతున్నాను.

భాస్క: (ఇంకా ఆలోచననుంచి తేరుకోడు.)

రమ: ఈ సమయాన్ని చేజార విడుచుకుంటే మంచి సంబంధాలు రావడం కష్టం. వెంకటయ్య తన కొడుక్కు తిరిగి తిరిగి ఎటువంటి సంబంధాన్ని చేశాడో చూశావుగా! అంతే — మన ఆరాటం కానీ, ఆస్తి వున్నంత మాత్రాన మంచి పిల్ల దొరకటం కష్టం. ఇందులో ఎన్ని తంతులు? అయిదు సంవత్సరాలనాడు పెళ్ళయిన నరసింహం కొడుకు నారాయణకు ఇంకా కట్నం చిల్లి గవ్వ ఇవ్వలేదట. పైకి అంతా పెద్ద మనుష్యులుగానే కనబడుతారు, కార్యం వచ్చేటప్పటికి ఏముంది మేడిపండు సామెతే! చూడు, భాస్కరం ఒప్పుకున్న కట్నం పెళ్ళి పీటల ముందు ఇప్పిస్తాను. ఆలోచించుకో. పిల్లకేం వంక బెట్టాల్సిన పని లేదు. అంత లావూ కాదు, అంత సన్నమూ కాదు. వయస్సు పదహారు సంవత్సరాలు. సోగ ముఖం. కళ్ళల్లో వుంటుంది సిరి అంతా. పిల్లను చూస్తే నువ్వు ఇట్లా కబుర్లు చెప్పవులే!

భాస్క: మా నాన్నను కూడా కనుక్కోండి. ఆయన ఉద్దేశ్యమేమిటో?

రమ: ఇంకా ఉద్దేశ్యం ఏముంది? ఎగిరి గంతేసి ఒప్పుకోడూ?

కోదండ: కట్నం ఎంత కావలిసి వుంటుంది?

భాస్క: ఆ విషయం నాకు అంతగా తెలీదు. ఆ వ్యవహారం మా నాన్నతో చర్చించండి.

కోదండ: ఆహా! నీ అభిప్రాయం ఏమిటో కనుక్కుందామని.

భాస్క: ఆ విషయంలో నా అభిప్రాయంకంటే మా నాన్న అభిప్రాయానికే విలువ ఉంటుంది.

కోదండ: సరే—

రమ: ఒక్క విషయం.

భాస్క: ఏమిటి?

రమ: నవీన భావాలు కల యువకుడివి కనుక నీకు అంత పట్టింపు వుండదనుకుంటాను. వీరేశలింగంగారి సంస్కరణలో బాగా నమ్మకం వుండి వుంటుంది. అయినా సంఘంలో ఏ పని చేసినా మీరే చేయాలి, సాహసం చేసి. కాలం మారింది. పాత పద్ధతులు, ఆచారాలు దానితో పాటు మారినయ్. మొగుడు చిన్నప్పుడు చచ్చినవాళ్ళకు పెళ్ళిళ్ళు అవుతున్నాయి. చేసుకొన్నవాడు సంఘ సంస్కర్త, గొప్పవాడు. ఏమీ లేదు. అమ్మాయికి పదకొండో సంవత్సరాన మేనల్లుడికిచ్చి పెళ్ళి చేశారు. మొగుడు ఇంటర్మీడియట్ చదువుతూ పరీక్ష తప్పి దేశాల మీద పారిపోయి అక్కడే ఎక్కడో చనిపోయాడు. అదీ సంగతి. నీ కేమన్నా...

భాస్క: (కొద్ది క్షణాలు ఆలోచించి) నా మటుకు నాకేం అభ్యంతరం లేదు. పైగా సానుభూతి కూడాను. మరి, మా నాన్న వాళ్ళ ఉద్దేశాలు ఎట్లా ఉంటాయో! వాళ్ళతో కూడా చెప్పటం మంచిది.

రమ: సరే. ఆ విషయం మాకు చెప్పాలట్రా. మీ నాన్నతో చెప్పకుండా ఎట్లా వుంటాం. నీ మనస్సు కనుక్కోనేందుకు నిన్ను అడిగి చూశాను.

భాస్క: నేను వెడుతానండీ.

రమ,కోదండ: సరే, వెళ్ళిరా. మంచిది.

(భాస్కరం వెళతాడు)

రమ: ఒసేవ్! ఎక్కడా ఇంటో.

(వస్తూన్నా. ఇంట్లోంచి విశాలాక్షమ్మ కేక)

విశా: (వచ్చి) ఏమిటండీ!

రమ: చెట్టుక్రింద రామకృష్ణయ్యగార్ని వెంటనే తీసుకు రమ్మనమని నర్సిగాడితో చెప్పి పంపించు.

(విశాలాక్షమ్మ ఇంట్లోకి వెళ్ళుతుంది.)

రమ: ఎట్లా ఉన్నాడు పిల్లవాడు?

కోదండ: బాగానే ఉన్నాడు. రెండో పెళ్ళికి అభ్యంతరం చెప్పక పోవటం మన అదృష్టమే. కుర్ర వాడు కొన్ని విశాల భావములు గలవాడే.

రమ: అట్లానే కనబడుతున్నది.

కోదండ: అందమైన పిల్లగాడే! అమ్మాయి ప్రక్కన నిలుచో దగ్గవాడే!

రమ: అనుమానమా?

కోదండ: మరి చివరకు ఏమవుతుందో గానీ, ఇంత వరకు 50% ప్రయత్నం ఫలించిందని అనుకోవచ్చును కదటా.

రమ: కాదు 25%

కోదండ: ఎందుచేత?

రమ: అంతే!

కోదండ: పిల్లవాడు ఒప్పుకున్నాడు. ఇక అతని తల్లిదండ్రులు ఒప్పుకోవాల్సి ఉంది.

రమ: అయితే ఏం? పిల్లవాడి ఒప్పుదలా, అతని తల్లిదండ్రుల ఒప్పుదలా ఎట్లా సమానం? భాస్కరం మాటల్నిబట్టే తెలిసింది లేదూ! ప్రతి విషయాన్ని తండ్రిని అడుక్కోమంటున్నాడు. కనుక పెళ్ళి చేసు కోవటమూ, చేసుకోక పోవటమూ ముఖ్యంగా రామ కృష్ణయ్యగారి మీద ఆధారపడి వుంటుంది.

కోదండ: అయితే ఒప్పించగలిగితిమా!

రమ: నాకు నమ్మకం లేదు.

కోదండ: వ్యవహారాన్ని ఇంత దూరం నడుపుకొచ్చి ఊరికే వదలటం ఎట్లా?

రమ: సాయశక్తులా ప్రయత్నిద్దాం. కట్నం మీరకు లొంగవచ్చు మామగారు. డబ్బు మీద అభి మానం జాస్తిగా గలవాడు.

కోదండ: ఏదీ ఇంకా రావటం లేదే! సమయానికి ఇంటో ఉన్నాడో లేదో.

రమ: ఈవేళప్పుడు ఇంట్లోనే వుంటాడు.

(కొద్ది క్షణాలు నిశ్శబ్దం. రామకృష్ణయ్య ప్రవే శిస్తాడు. భాస్కరాన్ని చూశాక, అతని తండ్రి అని సులభంగా గుర్తించవచ్చు. పొడుగే, పైగా లావు కూడాను. వయస్సు యాభై అయినప్పటికీ పైగా ఉంటాయి. కొంచెంగా నెర్సిన యెర్రని దోవతి పై వలువ కూడాను. అతన్ని చూడగానే రమ ణయ్యా కోదండరామయ్యా లేచి నిలబడతారు. రమ ణయ్య కుర్చీ చూపిస్తాడు. కూచుంటాడు.

రామకృష్ణయ్య: పిలిపించారటగా.

రమ: అవును.

రామ: మా భాస్కరం స్కూల్లో ఏమైనా అల్లరి చేశాడా! వాడి కీమధ్య చదువుకంటె ఆటలు ఎక్కువైనాయి లెండి. చెప్పండి. బుద్ధి చెబు తాను.

రమ: (నవ్వుతూ) మీవాడు అలాంటివాడు కాదు లెండి. బుద్ధిమంతుడే! ఏమైనా అల్లరి చేస్తే మీదాకా రానిస్తామా!

(కొంచెంసేపు నిశ్శబ్దం)

రామ: అయితే ఎందుకు పిలిపించినట్టు?



అలంకరణ — శ్రీ కె. రాజయ్య

రమ: మీతో మాట్లాడాల్సిన పని వుండే.

రామ: (ఏమిటి) అన్నట్టు చూస్తాడు.

రమ: అయితే ఈ సంవత్సరం మీ అబ్బాయికి పెళ్ళిచేయ దలచుకోలేదా!

రామ: (సగర్వంగా నవ్వుతూ) మా వాడు స్కూలు ఫైనల్‌కి వచ్చిన దగ్గర్నుంచీ చాల మంది అట్లా అడుగుతున్నారు.

కోదండ: పిల్లవాడు పెళ్ళీడుకు వచ్చాడు గదండీ!

రమ: మీ అభిప్రాయమేమిటి?

రామ: మా వాడికి అప్పుడే పెళ్ళేమిటండీ, ఇంకా పందొమ్మిదేళ్ళు వెళ్ళలేదు. ఏదో చదువుతున్నా డుగా! ఈ రోజుల్లో చదువుకున్నవాళ్ళు పాతికేసేళ్ళ వరకూ పెళ్ళిళ్ళు చేసుకోవటం లేదు.

రమ: (హాస్యంగా) మీ అబ్బాయికి కూడా అంతవరకూ చేయదలచుకోలేదేమిటి?

రామ: నా ఉద్దేశ్యం అదికాదు.

రమ: మా బంధువుల్లో ఒక సంబంధం వుంది. మీరు పెళ్ళి చేయదలిస్తే మీ వాడికి యివ్వాలని ఉంది.

రామ: ఈ సంవత్సరం చేయదలచుకోలేదండీ. అదృష్టం బాగుండి స్కూలుఫైనల్ ప్యాసయితే...

రమ: పేం ప్యాసవుతాడనే భావించి కట్నం యివ్వ దలచుకున్నాం. సంప్కారం, సాంప్రదాయం కల కుటుంబం. పిల్ల దిగి వచ్చిన దేవకన్యలాగ ఉంటుంది. బంగారు రంగు. పిల్లవాడు ఒకసారి చూస్తే వదిలి పెట్టడు లెండి.

(మిగత 60 వ పేజీలో)

# ఇంతలో వుంది

(13 వ పేజీ తరువాయి)

రామ: ఒక్కతే ఆడపిల్లా?

కోదండ: అవును.

రమ: మీరు పిల్లను వచ్చి చూసి వెళ్ళండి. కట్నం విషయం మాట్లాడుకోవచ్చు. అసలు ఇప్పుడు ఎంత ఇచ్చినా — అంతా అబ్బాయికే చేరవలసిందే.

రామ: మీరు చెబుతున్నారుగా! వచ్చి చూడటం తరువాత. అసలు కట్నం కానుకలు ఎంత ఇవ్వగలరో చెప్పండి. ఆ పైన విచారిస్తాం.

రమ: ఆ మాట నేను చెప్పటం బాగుండదు. పెళ్ళి కూతురు తండ్రిగారు మీరే ఆ సంఖ్యను బయట పెట్టాలి.

కోదండ: (కొంచెంసేపు ఆలోచించి) హృదయ పూర్వకంగా పెళ్ళి రోజు ఇవ్వ దలచుకున్న మొత్తాన్ని చెబుతున్నాను.

రమ: ఊఁ. అటూ కరెక్టుగా చెప్పండి.

కోదండ: మనమంతా పెద్దమనుష్యులం. మూడు రాళ్ళ బేరాలు ఆడుకోవటం బాగుండదు.

రమ: ఆ మాట నిజమే.

రామ: చెప్పండి—సంఖ్య, మీ నోటివెంట—ఎన్ని అక్షరాలలో ఉంటుందో.

కోదండ: పదిహేనువేలు.

రామ: (ఆలోచనలో పడతాడు)

రమ: సరిగా ఆలోచించుకొనే ఒక నిర్ణయానికి రండి. మించి పోయింది ఏమీ లేదు. ఆహారం దగ్గరా, వ్యవహారం దగ్గరా మొగమాటం ఉండరాదని అనలే అన్నారు.

కోదండ: పోనీ ఆడవారితో మాటాడి...

రామ: ఆడవారితో మాట్లాడాల్సిన పని లేదు. నా మాటకు తిరుగులేదు. రమణయ్య గారి పట్ల పూర్తి విశ్వాసంతో—మీ అమ్మాయిని మా వాడికి చేసుకోవాలనే అభిప్రాయం కలుగుతూంది.

రమ: చూశారా, అప్పుడప్పుడు మంచి సంబంధాలు దొరకవు. వజ్రంలాంటి పిల్ల. ఉన్నంతలో గర్వించతగ్గ కట్నం.

రామ: ఒక్క మనవి. కట్నం విషయంలో మీరు ఇంకో మాట సెలవిస్తే మనస్సుకు పూర్తి ఆనందం చిక్కుతుంది.

రమ: ఏమంత మర్యాదగా ఉండదు, రామకృష్ణయ్య గారూ! కోదండరామయ్య వున్న సత్యం చెప్పేశారు. తెలిపారు.

రామ: ఈ రోజుల్లో కట్నం ఎక్కువివ్వటం ఘనం.

రమ: తాహతుకు మించిన కట్నం యిస్తే హాస్యాస్పదం కూడాను.

రామ: మీరు అట్లా అంటే, ఇక నేను ఏమనేది, రమణయ్యగారూ.

రమ: సరే, ఏమన్నా ఓపిక ఉంటే ఇంకొక మాట అనవయ్యా, కోదండరామయ్యా!

కోదండ: నోరు తెరిచి అడిగిన మీ మాటకు విలువ లేకుండా ఎందుకు చెయ్యాలి? ఇంకో వెయ్యి రూపాయలు వేసుకోండి.

రామ: (నిండైన తృప్తిగా) మంచిది.

రమ: అబ్బాయి అభ్యంతరం...

రామ: నా మాటే వాడి మాట. ఆ భయం మీరేమీ పెట్టుకో నక్కర్లేదు. నా చేతి చాటు వాడే... పురోహితుణ్ణి పిలిపించి...

రమ: ఒక్క విషయం.

రామ: ఏమిటి?

రమ: మీకు తెలిసే ఉంటుందనుకుంటాను. అయినా చెప్పటం మా విధి. పదకొండేళ్ళప్పుడు అమ్మాయిని మేనల్లుడి కిచ్చి పెళ్ళి చేశారు. ఇంటర్మీడియట్ చదువుతూ పరీక్షతప్పి మొగుడు దేశాల మీద పారిపోయి ఏ రైలు క్రిందనో పడి చనిపోయాడు. రెండో పెళ్ళని మీకు...

రామ: (షాక్ తిన్నట్టుగా) రెండో పెళ్ళా?

కోదండ: అన్నమాటే కాని, పిల్ల పెద్ద మనిషై ఇంకా సంవత్సరం పూర్తి కాలేదండీ.

రమ: బాల్యంలో మొగుడు చచ్చిన వాళ్ళకు ఇప్పుడు పెళ్ళిళ్ళు చేయటం కొత్త కాదులెండి. చూడండి! పైగా చేసుకున్న వాళ్ళకు ఒకరకమైన సంస్కారం సంబంధమైన ఖ్యాతి కూడాను. మచ్చుకు గమనించండి. వెంకటపతిగారి కొడుకు పాలెంలో కాపురం చేసిన విధవను పెళ్ళి చేసుకోలేదూ! డాబా దానయ్య కొడుకు దశరథరాముడు వితంతువును పెళ్ళి చేసుకొంటే విజ్ఞులు ఎంత మంది అభినందించలేదు. తన కొడుకు చేసిన ఘన కార్యానికి దానయ్య నిటారుగా తలెత్తుకుని నడుస్తున్నాడు. కాలం మారింది. ఆచారానికి అంతు ఎక్కడ? కొత్త కొత్త పద్ధతులు వస్తూంటే కాని కాలం మార్పుకు ఘనత ఉండదు. రామకృష్ణయ్యగారూ దీన్ని గురించి మీరు మనస్సులో ఏమీ మథనపడ నవసరం లేదు. ఇందులో సంఘాన్ని ఎదిరించి చేసేది కూడా ఏమీ లేదు కనుక, భయపడ నవసరం లేదు. వెంకటపతినీ, దానయ్యనూ సంఘం ఏం చేసింది? గౌరవించ లేదూ!

రామ: (కుర్చీలోంచి లేచి) వస్తాను.

కోదండ: పెళ్ళి మాట...

రామ: చెప్పారుగా. మా ఆవిడ్ని కనుక్కొని ఏ మాటా రమణయ్యగారితో చెబుతాను.

రమ: రెండో పెళ్ళి అనగానే మీకు నచ్చకపోవడం కలిగి నట్టుంది.

రామ: అబ్బే. నాకదేమీ లేదు.

(రామకృష్ణయ్య వెళతాడు.)

కోదండ: (ఆసుపత్రి దిగులుగా) కథ అడ్డం తిరిగిందే.

రమ: (మాట్లాడడు. కోదండరామయ్య వంక ఒకసారి చూసి వూరుకుంటాడు.)

## 3

కోదండరామయ్యగారి ఇంటి చావిడి. కుడి వైపున ఒకద్వారం, బజారువైపున చావట్లో ఒకనవారుమంచం ఎత్తి వుంటుంది. ఒక ప్రేం పడక కుర్చీ, ఒక బల్లా, ఒక మామూలు కుర్చీ వుంటాయి. ఎదురుగాగా ఇంట్లోకి ఒక ద్వారం గళ్ళ తెర కట్టి వుంటుంది.

తెర లేచేప్పటికి కోదండరామయ్య పత్రిక చదువు కుంటూ వుంటాడు. సుభద్రమ్మ, ఆయన—భార్య కడపలో కూర్చుని వుంటుంది. వయస్సు యాభై లోపు. కోదండరామయ్యకంటే లావుగా వుంటుంది.

కోదండ: అమ్మాయి ఏమంటూంది?

సుభద్రమ్మ: ఏమంటుంది? మాట్లాడదు. ఇష్టమనీ చెప్పదు కాదనీ చెప్పదు.

కోదండ: మనం నిర్ణయించిన సంబంధానికి ఎదురుచెప్పదులే! దాని బాగుకోసమేగా! పెళ్ళి చేసుకో కుండా ఎల్లకాలమూ యిట్లానే వుంటుందా?

సుభ: రమణయ్యగారు ఇంకా రాలేదే.

కోదండ: వస్తాడు. రేపు ఆదివారం. తప్పకుండా వస్తాడు.

సుభ: ఇవాళ శనివారం ఎందుకు రాకూడదూ?

కోదండ: మళ్ళీ ఏమన్నా మాట పొరపాటు వచ్చినాదో ఏమిటో...

సుభ: రేపు చూసి మీరు వెళ్ళి వస్తే మంచిది.

కోదండ: అనే అనుకుంటున్నాను.

(శాస్త్రి ప్రవేశం. పొడికోలు జుబ్బరాయుడు. నడివయస్సు. ఆకారం చూస్తేనే హాస్యగాడని తెలుస్తుంది.)

కోదండ: ఏం శాస్త్రుల్లుగారూ ఈ మధ్య ఎక్కడా అగుపించడమే మానివేశారు!

శాస్త్రి: ఆఁ! ఎక్కడా — ఎప్పటివారి లేస్తే ఒక సినా, ఒక లోకమూ!

కోదండ: ఉండటకు డబ్బో పెత్తనాలు తిండికే.

శాస్త్రి: మా బాగా చెప్పారు. ఏమైనా 'పడిస్తే వెలక్కాయిచ్చు చేటకిచ్చి' తీసుకుంటే టింగరాక్కానే ఉంచేశ, నా మీద.

సుభ: మా అమ్మాయికి మంచి సంబంధం కుదిర్చి పెట్టమన్నాను. ఏమైనా...

శాస్త్రి: చూస్తున్నానమ్మా, చూస్తున్నాను. 'ఈ డుపు కాళ్ళవాళ్ళా, ఏడుపు మొగం వాళ్ళా' అన్న సరైన కుర్రవాడు దొరికితేనా?

కోదండ: పాలెంలో రామకృష్ణయ్యగారిని ఎరుగుదురుగా మీరు?

శాస్త్రి: సందేహమా? 'జగమెరిగిన బ్రాహ్మణ్ణికి ఎరక్కా పోవడ మేమిటి?

కోదండ: వారికో కొడుకు ఉన్నాడుట.

శాస్త్రి: అవును. భాస్కరం 'చదువు పొరవే గాని అక్షరపు పొరవ లేదు.'

సుభ: స్కూలు పైసలు చదువుతున్నాడుగా!

శాస్త్రి: ఈ కాలప్పవాళ్ళ చదువు అడుగుదా మమ్మా! 'దుప్పుపాలు యీ నిండంటే పాల కడుప్ప' అంటారు.

భావ్యాదం సంగతి నాకు తెలుసు. నేనెరుగలేదు వెధవాలా అప్పుడే పెళ్ళి కానిబుద్ధులు. మున్సబుగారి పిన్నకూతురు మీద కన్ను వేసున్నాడు. — అవే.

కోదండ: నిజంగానా?

శాస్త్రి: నలుగురిలో నాల్యంగా (బయటపెడుతూన్న నాళ్ళు). నేను అబద్ధం ఆడతానా!

కోదండ: వాళ్ళ నాన్నకు తెలుసా?

శాస్త్రి: ఏమో! దొంగను దొంగే పట్టాలిట. పిల్ల మీద కన్ను వెయ్యటమెందుకు ఒక పొర్పొటుకు నా కా సంగతి చెప్పాడు.

సుభ: ఆ అబ్బాయిని మా మాలతికి చేసుకో వాలనుకున్నాం.

శాస్త్రి: (సగం (కుంగి—కునుకుపడి) ఆ...అట్లా......గా?

కోదండ: ఏ అభిప్రాయం మేమిటి?

శాస్త్రి: కొంతకాలం పెళ్ళి అయిన తరువాత బాగుపడతాడు.

(రమణయ్య వస్తాడు)

కోదండ: ఇక నేను వెళ్ళొస్తానని అనుకుంటున్నాను.

రమ: ఒకా రేగా కాస్త తీరిక చిక్కింది.

కోదండ: ఏమ్మంటి వ్యవహారం.

శాస్త్రి: నేను వెళ్ళొస్తాను, కోదండరామయ్య గారూ!

(శాస్త్రి వెళతాడు)

కోదండ: ఏ మన్నాడు రామకృష్ణయ్యగారు.

రమ: ముహూర్తానికి, ఆశ లేదన్నాడు.

కోదండ: మళ్ళీ ఏమన్నా పేచీ పెట్టాడేమిటి?

రమ: పెట్టాను...

కోదండ, సుభ: ఏమని?

రమ: పై కేసులకు అంటా తామరాకుమీద నీటి బొట్టు కదలకుండా మాటలు చెప్పేవాళ్ళు.

కోదండ: ఏ మంటున్నాడు?

రమ: కారణమంతా భార్యమీద తోశాడు, మూస పుంటే.

కోదండ: అసలు ఇంతకూ ఏమన్నాడో చెప్పలేదు.

రమ: కట్నం ఎక్కువ కావాలట.

కోదండ: ఎంతేమిటి?

రమ: కనీసం ఇంకా నాలుగువేలు కావాలట. మొత్తం ఇరవై వేలు పూర్తికావాలని, భార్య పట్టు పడుతున్నదట.

కోదండ: ఇంట్లో అలాగా తన మాటే వింటాడని అన్నాడుగా.

రమ: ఒక్కటే. ఇంట్లో పిల్లి, బయట పులి.

కోదండ: ఏం చేయటం?

రమ: అదే అర్థంగాక నీ దగ్గరకు పరుగెత్తుకు వచ్చాను.

సుభ: ఇరవై వేలు ఎక్కడ ఇస్తాం మా!

(కొద్ది క్షణాలు నిశ్శబ్దం)

రమ: ఒక్కటే కొడుకట. ఇరవై వేల కట్నం తేనిది చేసుకోవటం నామోషీ అట.

సుభ: ఏ మంటాడు?

కోదండ: ఏమంటే ఏముంది? కాళ్ళకు పెడితే, ఖతా పడతావాళ్ళు తగిలేసి!

సుభ: ఎన్ని రోజులని తిరగటం?

కోదండ: ఏం చేస్తాం మరి. ఆడపిల్లను కంటే పెళ్ళి చేయడం అన్ని కష్టాలను కొనితెచ్చుకోవటమే! ఇంతో పెళ్ళిని ప్రతివాడూ కట్నం ఎక్కువ అడిగేవాడే!

రమ: ఇంతకూ ఏ మంటావు కోదండరామయ్యా

కోదండ: (కొంచెంసేపు ఆలోచించి) ఏమో ఏమం టావు?

సుభ: నేను అనేదేముంది. ఇరవై వేలకు ఒప్పుకో వల్సిందే.

కోదండ: ఇరవై వేలు...

సుభ: మన పిల్లకు ఉండేదేగా. నాలుగేళ్ళూ మిగి లేలాంటో నాలుగువేలు తక్కువ అవుతాయి.

రమ: అట్లా అనుకుంటే ఇంకా ఆ ఆలోచనలు దేనికి? ఆ ముక్క రామకృష్ణయ్యగారితో చెప్పేస్తాను. కోదండరామయ్యా, నువ్వు ఒక్కటి ఆలోచించు. ఇంతో పెళ్ళి కావటం మూలాన ప్రతివాడూ తేలిగ్గా చూసేవాడే! నువ్వు యికసంబంధాలకోసం తిరగలేవు. ఉన్నదాన్నే పూడిపోకుండా చూసుకోవటం మంచిది.

కోదండ: మా అందరికీ ఆ ఉద్దేశ్యం ఉన్నప్పుడు నేను కాదనటం దేనికి?

రమ: అయితే నేను వెళ్ళొస్తాను.

సుభ: భోంచేసి వెళుదురుగాని ప్రొంతం ఉన్నయ్యా!

## 4

కోదండరామయ్యగారి ఇంటి చావిడి. సుమారు ఉదయం తొమ్మిది గంటల ప్రాంతం.

కోదండరామయ్య పత్రిక చూసుకుంటూ వుంటాడు. మాలతి నవారు మంచంమీదకూర్చొని ఏదో వార పత్రిక చదువుకుంటూ ఉంటుంది. పదహారేళ్ళు. రమణయ్యగారు వర్ణించిన అన్ని లక్షణాలుగల పిల్ల. కాని ముఖం కళగా వుండదు. మనస్సులోఉన్న ఏదోఒక విచారాన్ని పోగొట్టుకునేందుకు పత్రిక చదువుకొంటున్నా దానిపనే అగుపడుతుంది.

చేటలో బియ్యం పోసుకుని గడ్డలు ఏరుతూ వుంటుంది సుభద్రమ్మ.

కోదండ: వచ్చే మాసం ఆరో తారీఖు లగ్నమే బావుంటుంది.

సుభ: ఆపైన లగ్నాలు లేవా?

కోదండ: లేకేం, పదకొండో తారీఖు ఒకటీ, ఇరవై నాలుగో తారీఖు ఒకటీ ఉన్నాయట. పురోహితుడు పురుషోత్తంగారు చెప్పారు.

సుభ: పదకొండో తారీఖు లగ్నానికి ముహూర్తం నిర్ణయించుకుంటే బావుంటుందేమో!

కోదండ: ఏంటి?

సుభ: పెళ్ళిపనులు కావద్దూ!

కోదండ: బాగానే అన్నావు. అయినా పెళ్ళి పనులు అధికంగా ఏ మున్నాయి గనుక. ప్రతి సంవత్సరమూ 'ఈ సంవత్సరం అమ్మాయి పెళ్ళవుతుంది, ఈ సంవత్సరం పెళ్ళవుతుంది' అని సగం కొంత వేస్తిన దగ్గర్నుంచీ— వడియాలు పెట్టడమూ, అప్పడాలు చేయడమూ, నెయ్యి కూడబెట్టడమూ, కందిపప్పు తయారు చేయడమూ...

సుభ: (కోపంగా) ఊ!...మాట్లాడితే ఎత్తిపొడిచే దెప్పిపొడుపులు

కోదండ: అమ్మాయేమి.

మాలతి: (నాన్నగారికేసి చూసి తిరిగి) ఏమిటి నాన్నా!

కోదండ: నీ తారీఖు లగ్నం నిర్ణయించమంటావు?

సుభ: సరేలే. పుట్టిన దగ్గర్నుంచి మోహనకు పూనుకొని కొన్నుట్టు ఇంకా నాళ్ళు ఒక నిర్ణయానికి రాకముందే ఈ ఆలోచనలన్నీ దేనికి?

కోదండ: ఇంకా ఒక నిర్ణయానికి వచ్చే దేముంది? ముహూర్త నిర్ణయానికి రమణయ్యను వెంట పెట్టుకొని రావటమే. అడిగిన కట్నానికి అంగీకరించాముగా!

సుభ: మళ్ళీ ఏమన్నా పొరపొచ్చాలు తేవచ్చునేమో.

కోదండ: ఛీ. వాగబోకు. క్షణక్షణానికి ఒక కొత్త అనుమానాలు, భయాలూనూ. సగం ఇట్లాంటి అనుమానాలతో పిచ్చుకున్న నావలళ్ళే — కాలం కలిసిరాక అవి నిజమై కూర్చుంటున్నాయి.

సుభ: (మాలతి వంకచూసి అప్పు) నేను ఏ మన్నాననీ—

కోదండ: ఏమీ అనక్కర్లేదు. పోనీలు కలిసి రావటంలేదు. ఈ బాధ ఇవాళ్టే తీరే అట్లా అమ్మాయి కన్నా పెళ్ళి రానివ్వు.

సుభ: ఆ అదృష్టానికి ఇంకా మన మీద అను గ్రహం కలుగలేదు.

(బియ్యపు చేట) చెత్తపోసి వంట గదిలోకి వెళ్తుంది. కోదండరామయ్య తల పట్టుకుని కూర్చుని వుంటాడు. రమణయ్య వస్తాడు, కొంచెం ఖంగారుగా.

కోదండ: ఏం, రమణయ్యా! కూర్చో.

రమణయ్య: (కూర్చుంటాడు.)

కోదండ: ఏది శాస్త్రి లగ్నం పెట్టుకునేందుకు తారీఖెట్! కబుర్లో ఒకరు లవేసుకోని ఎదురుచూస్తున్నా.

రమ: నీవారు ఆట్లో, ఎదురుచూడటమెట్టే. వాళ్ళు అట్లా పెళ్ళి చెడ్డి పోతున్నారు.

కోదండ: (క్రుంగిపోయి ఏం?)

సుభ: (ప్రవేశించి) మళ్ళా ఏం కొంప మునిగింది?

రమ: మళ్ళీ పేచీలు పెట్టాడు మహానుభావుడు.

కోదండ—సుభ: ఏమని?

రమ: ఈ సంబంధానికి నిశ్చయ తాంబూలాలకోనటమే మంచిది. మూడుగా మన ముఖాన నుంచిచెప్పి చిమ్మేశారు.

కోదండ: మళ్ళీ ఏ మంటున్నారు, ఆ మనసిచ్చి సీమగ.

రమ: కట్నం ఇంకా వేలు ఎక్కువ కావాలట.

సుభ: ఆ పాడుబుద్ధికి ఆది అంతం లేదూ!

కోదండ: ఆయన నోటితో అన్న ముక్కలేనా?

రమ: ఏం చెప్పమన్నా అంటాడు. నోటి మాట లకు నోనటు అనుకూలించపవద్దూ.

(మాలతి అక్కడ్నించి లేచి ఇంట్లోకి వెళ్ళిపోతుంది)

రమ: ఇంతకూ ఆ ఆటలన్నీ భార్య అడిగేవంట. ఎవరో లంకమనించివచ్చారట. పాలికవేయ వెండి పళ్ళెంలో పెట్టే, యిస్తామన్నారట. వస్తేనే. ఇదొక ఎత్తు— కట్నం రాబట్టుకోవటానికి.

(కొద్ది క్షణాలపాటు అందరూ ఆలోచనలో మునిగి పోతారు. భార్యాభర్తల ముఖాన నెత్తురుచుక్క లేదు.)

రమ: ఆదిగో ఇంకో ముఖ్యమైన విషయం చెప్పటం మరిచిపోయాను. ఆ సంబంధాన్ని పోనివ్వకూడనేనటం

మనకే (శేయస్కరం. పిల్లవాడి నడక మంచిదికాదు. మనం ఏమేమో అనుకున్నాం. భాస్కరానికి మనం పిల్లనివ్వడం మనకు పరువుతక్కువ కూడాను.

కోదండ: ఎందుచేత?

రమ: మొన్న ఒక ఘనకార్యం చేశాడు. ఊళ్ళో వాళ్ళే తిట్టనివాడు లేడు. ఇంకా ఆ తలిదండ్రులకు మన అమ్మాయికి ఎక్కువ కట్నంయిచ్చి పిల్లనిస్తారు అనే ఆశ ఎందుకున్నదో నాకు అర్థం గావటంలేదు.

కోదండ: ఏం చేశాడు?

రమ: మున్సబుగారి చిన్న కూతుర్ని ఒక రోజు రాత్రి లేవదీసు కెళ్ళేందుకు (ప్రయత్నం చేశాడు. ఆ పిల్ల పెట్టెతో చాల నగలతో బయలుదేరింది. రాత్రి పిడు గంటల బండికి స్టేషనులో టిక్కెట్టు కొనుక్కుంటూవుంటే చూసి పట్టుకున్నారు. భాస్కరం మక్కెలు విరగదన్నారు.

కోదండ: ఊ!...

సుభ: అటువంటివాడు మన కొద్దు బాబూ!

కోదండ: (నిట్టూర్పు విడుస్తూ) ఇక అమ్మాయికి మనం పెళ్ళి చేయలేం.

సుభ: ఇంతకూ దాని తలరాత అట్లా వుంది.

రమ: అట్లా అధైర్యపడితే ఏం లాభం?

సుభ: తల ఎటూ ఎత్తుకు తిరగాలో నాకు అర్థం కావటంలేదు. అడిగిన అమ్మలక్క లందరికీ చెప్తాను, అమ్మాయి పెళ్ళని.

కోదండ: (భార్యవంక ఉరిమి చూస్తాడు.)

రమ: ఎన్నిసార్లో పెళ్ళి కాకపోదు, అమ్మాయికి [illegible] కూడా ఏమీ మించలేదు.

కోదండ: ఇంట్లో ఉన్నప్పుడుగదా మేనలు దాని పెళ్ళి చేశాం, కాని ఆ విధవ పారిపోయి మూర్ఖపువాళ్ళ చెలువల నీళ్ళు (తాగిస్తున్నాడు. (నుదురు చేతో పట్టుకుని బాధగా తల వంచుకుంటాడు.)

సుభ: ఇటూ అనుకున్న సంబంధాలు తిరిగిపోవడం ఎటుచూసినా మనకే అ(పతిష్ఠ.

రమ: అవును, మరి.

కోదండ: ఇక ఏమైనా నేను కడప దాటను. దాని రాత అట్లా ఏడిస్తే మనం ఎన్ని తిరుగుళ్ళు తిరిగి మటుకు ఏం లాభం?

రమ: అదేమిటయ్యా పెద్దమనిషి. అట్లా అనుకుంటే ఎటూ కుదురుతుంది! అమ్మాయి భవిష్యత్తంతా పుట్టింట్లోనే వెళ్ళబుచ్చవలసిందేనా?

(పెరుగింటి పిల్లవాడు వస్తాడు, పదేళ్ళవాడు)

పిల్లవాడు: (కోదండరామయ్య నుద్దేశించి) బయట ఎవరో కొత్తమనిషి నిలబడ్డాడు.

(అందరూ ఒకళ్ళ ముఖం ఒకళ్ళు చూసుకుంటారు)

రమ: లోపలకు రమ్మను.

(పిల్లవాడు వెళతాడు. ఒకవ్యక్తి లోపలకువస్తాడు) ఇరవై ఇరవైరెండేళ్ళ సంవత్సరాల వయస్సు. ఒక మాదిరి ఎరుపు. అందమైన [illegible], [illegible], కళ్ళకు నల్ల [illegible] సులోచనాల జోడూ, ఇతర [illegible] ఉద్యోగం చేస్తున్న [illegible], [illegible] ఉంటాయి. చేతులో సూట్‌కేసూ! అందరూ దిగాలుపడి చూస్తుంటారు.

కొత్త వ్యక్తి: (కుర్చీలో కూర్చుని వాళ్ళకేసి పరికించి చూసి) ఈ ఇంట్లో ఒక పదహారేళ్ళ అమ్మాయి వుండాలి ఏది?

(ఇంకొక్కసారి అందరూ ఒకళ్ళ ముఖాన్ని ఒకళ్ళు చూసుకుంటారు.)

కొత్త వ్యక్తి: పేరు...మాలతి.

(మాలతి ఇంట్లోంచి వచ్చి ఆ మనిషిని చూసి దిగ్భ్రాంతి చెంది ఊరుకుంటుంది.)

రమ: (లేని అధికారాన్ని, జారిన స్వరాన్ని తెచ్చుకుంటూ) ఎవరు నువ్వు.

కొత్త వ్యక్తి: కనబడటం లేదూ!

కోదండ: అంటే—

సుభ: ఎవరి ఇల్లు అనుకుని వచ్చాడో.

రమ: ఏ వూరు?

కొత్త వ్యక్తి: ఏ ఊరైతే ఇక్కడి కెందుకు వస్తాను.

కోదండ: నీ పేరేమిటి?

కొత్త వ్యక్తి: మీకు తెలుసు.

రమ: వీ డెవడో పిచ్చివాడులా ఉన్నాడు. ముందు బయటికి నడువు.

కొత్త వ్యక్తి: మాలతికోసం వచ్చాను. (మాలతికేసి) ఏం మాలతీ వస్తావా...వెళదాం.

కోదండ: మాలతి పే రెత్తావంటే. మక్కెలు విరగ దన్నుతాను.

కొత్త వ్యక్తి: నల్ల సులోచనాల జోడు తీసి నిజంగా విరగదంతావా, కోదండం మామా!

రమ: (ఆశ్చర్యంగా కేకవేస్తూ) పూర్ణానందం... ఒరేయ్ నువ్వింకా (బతికే వున్నావటోయ్—

కోదండ, సుభ: ...పూర్ణానందం...

మాలతి: (ఆనందం భరించలేక ఇంట్లోకి పారిపోతుంది.)

రమ: సమయానికి వచ్చి (బతికించావురా. అసలు ఇన్నాళ్ళూ ఎక్కడ వున్నావు. ఎట్లా వుంటున్నావు.?

పూర్ణానందం: ఒరిస్సాలో. ఉద్యోగం చేస్తున్నాను.

రమ: నే మందరం చచ్చిపోయావనే అనుకుని. మాలతికి రెండో పెళ్ళి చేసేందుకు సంబంధం...

పూర్ణా: నిశ్చయించారా?

రమ: ఇంకా లేదులే! సమయానికి వచ్చి ఆ పాపానికి పాల్పడకుండా చేశావు.

కోదండ: మనిషి గుర్తుపట్టకుండా మారిపోతే...

సుభ: నాయనాయనా ఇల్లా ఎరుపు రంగులోకి వస్తేనూ—

రమ: కోదండరామయ్యా నీ బాధ విరగడైంది. కాని మళ్ళీ పోకుండా చూసుకో!

కోదండ: ఇం కెక్కడికి వెళతాడు!

పూర్ణా: మాలతీ...(అంటూ కుర్చీలోంచి లేచి ఇంట్లోకి వెళతాడు.)

రమ: కోదండరామయ్యా! ఇవాళనుంచి గాలి స్వేచ్ఛగా పీల్చుకోవచ్చు. నడి బజారున నిటారుగా నిలబడి నడవొచ్చు——ఇంతలో వుంది అదృష్టం!

★

## నుడి—నానుడి

(22 వ పేజీ తరువాయి)

అమెరికా కనిపెట్టిన తర్వాతనే ఇది యూరప్ దేశాలకు వ్యాపించిందని వారి అభి(పాయం.

కాని, భారతదేశానికి ఇది ఎలా వచ్చిందనే విషయమై శాస్త్రజ్ఞులలో అభి(పాయభేదం వుంది. ఇది చైనా నుంచి ఇండియాకు చేరిందని డాక్టర్ డి మాక్ అభి(పాయం. దీనికి చీనాగ్ బాదం బెంగాలీ పదం, మణిలా క్కొట్టై అనే తమిళ పదం సూచన కావచ్చు. తమిళ దేశానికి ఫిలిప్పీన్స్ రాజధాని అయిన మనిలానుంచి ఇది ఎప్పుడో దిగుమతి అయి ఈ పేరు పొందిందేమో!

దీని మొదటి పుట్టుక అమెరికాలో కాదు, ఆఫ్రికాలో. కనుక ఆఫ్రికా నుంచే ఇది భారతదేశం పశ్చిమ తీర (ప్రాంతాలకు వ్యాపించింది. అంతే, చైనాకు, అక్కడినుంచి ఇతర (ప్రాంతాలకు వ్యాపించింది అని మరి కొందరి వాదం. ఆఫ్రికా పశ్చిమ కోస్తాలోని సెనగాల్ రేవునుంచి మధ్యధరా సముద్రతీరపు రేవుల మధ్య వేరుసెనగ వ్యాపారం పెద్దగా సాగుతుండెడిట. ఈ సెనగాల్ రేవు పసిడిసిబట్టి వేరుసెనగకు సెనిగాలి సెరిగాల్ అనే పేరువచ్చి, అది అరబ్ తెగల మూలంగా హైదరాబాద్‌లో వ్యాపించి ఉండవచ్చు. సనగానికి అక్కడను, మరాఠ్వాడాలోను వ్యాపిలో ఉన్న సేరిగ పదం ఉదాహరించవచ్చు. సేంగా అనేది సెనక్కాయ అనే పదంనుంచి వచ్చిందని వాదిస్తే, సెనక్కాయ కేవలం మాండలిక మాత్రంగానే ఉంది గనుక సేంగా అని మారడానికి అవకాశం తక్కువ అనవచ్చు.